www.tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
ANNIVERSARY Celebration

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 21
పేజీలు : 2

గురువారం
07.08.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

GST IN - 36FDKPS 1308PZX

అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్

- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్

tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter

ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి


## రాహుల్‌ను ప్రధాని చేసైనా..

# బీసీ రిజర్వేషన్ సాధిస్తాం

- రాజధానిలో కాంగ్రెస్ మహా ధర్నా
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, ఆగస్టు 6, ఢిల్లీ బ్యూరో :** రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్ల బిల్లులకు వెంటనే ఆమోదం తెలపాలన్న డిమాండ్‌తో బుధవారం దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ భారీ ధర్నా తలపెట్టింది. మహా ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సాయంత్రం ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొంటారు. ఇండియా కూటమిలోని పలు పార్టీల నాయకులు హాజరై సంఘీభావం ప్రకటించనున్నట్లు తెలిసింది.అదే బిల్లుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణనను జాతీయ స్థాయి నమూనాగా మార్చే అంజెండాతో తొలి నుంచి కాంగ్రెస్? పార్టీ పోరాటం చేస్తుంది. దిల్లీ వేదికగా ధర్నాను విజయవంతంగా నిర్వహించి దేశవ్యాప్తంగా ఒక సందేశాన్ని పంపాలన్న కృతనిశ్చయంతో ఉంది. 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం ఆమోదించి పంపిన బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్‌తో 12 బీసీ సంఘాలు ఏప్రిల్ 2న జంతర్‌మంతర్‌లో నిర్వహించిన ధర్నాలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఇప్పుడు అదే బిల్లుల ఆమోదం కోసం సీఎం రేవంత్ ఆందోళనకు దిగారు.

సెప్టెంబరు 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల అమలు అంశం ఈ బిల్లుల ఆమోదంతో ముడిపడి ఉన్నందున కేంద్రం వెంటనే పచ్చజెండా ఊపి బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు పెంచేందుకు బాటలు వేయాలని డిమాండ్ చేస్తున్నారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించడం వల్ల వారికి ఎంతో మంచి జరుగుతుందని అంటున్నారు. వీలైనంత త్వరగా కేంద్రం నుంచి గ్రీన్? సిగ్నల్ వచ్చేందుకు కాంగ్రెస్ నేతలు చూస్తున్నారు.

**అన్ని పార్టీలు చర్చించగలిగేలా కాంగ్రెస్ ప్రయత్నం**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలో భాగంగా రాష్ట్రానికి వచ్చినప్పుడు పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కులగణన చేపట్టడం సహా జనాభాకు తగ్గట్టు వాటా కల్పిస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆచరణలో పెట్టేపనిలో కాంగ్రెస్ నిమగ్నమైంది. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని రాష్ట్రంలో రాజకీయాంశంగా మార్చి అన్ని పార్టీలు ఆ అంశంపైనే చర్చించేలా కాంగ్రెస్ చేయగలిగింది.

రాష్ట్రపతి భవన్? వరకు పార్టీ నేతలతో ర్యాలీ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులు
ఆమోదించాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించిన సీఎం రేవంత్ గురువారం అపాయింట్‌మెంట్ కోరారు. ఒకవేళ అపాయింట్‌మెంట్ రాకపోతే రాష్ట్రపతి భవన్ వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ నిర్వహించే ధర్నాకు మద్దతిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ ప్రకటించారు.

### మా పోరాటం జరుగుతూనే ఉంది

బీసీల రిజర్వేషన్ల బిల్లు ఆమోదించే వరకు తమ పోరాటం సాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే నరేంద్ర మోదీని గద్దె దించి రాహుల్? గాంధీని ప్రధానిగా చేసైనా తాము అనుకున్న సాధిస్తామన్నారు. ముస్లింలను బూచీగా చూపి బీసీ బిల్లును అడ్డుకోవాలి బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చ జరగాలన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించామన్నా ఆయన ఆ బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్?లో ఉన్నాయని తెలిపారు. బిల్లులు పంపి నాలుగు నెలలు గడిచినా రాష్ట్రపతి ఆమోదించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతిని కలిసి వినతి పత్రం ఇవ్వాలని భావించి అపాయింట్?మెంట్? కోరినా, ఇప్పటివరకు దొరకలేదన్నారు. ఆమోదించేవరకు తమ పోరాటం జరుగుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన జరగాలని జోడో యాత్రలో రాహుల్? గాంధీ డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయం మేరకు మేం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు తెలిపారు.

---

## రాష్ట్రంలో కొత్తగా 15 నేషనల్ హైవేలు

- మొత్తం 1,123 కిలోమీటర్ల మేర నిర్మాణం
- అంచనా ఖర్చు రూ.33 వేల కోట్లు

**టి మీడియా, ఆగస్టు 6, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, వంతెనల నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) ప్రణాళికలు రూపొందించింది. మొత్తం 15 ఎన్‌హెచ్ పనులను చేపట్టనుంది. ఇప్పటివరకు ఉన్న 12 ఎన్‌హెచ్ పనుల కోసం డీపీఆర్ కన్సల్టెన్సీ కోసం బిడ్‌లను కూడా ఆహ్వానించింది. మరో మూడు పనులకు త్వరలోనే డీపీఆర్ బిడ్‌లను పిలవడానికి సిద్ధమవుతోంది. మొత్తం 1,123 కిలోమీటర్ల మేర జరిగే ఈ పనులకు రూ.33 వేల కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనాలు రూపొందించారు. కన్సల్టెన్సీ సంస్థలు ఇచ్చిన నివేదికల ఆధారంగా త్వరలోనే ఈ ఎన్‌హెచ్ పనులను ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాబోయే మూడేళ్లలో ఈ పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.



**మోర్త్ చేపట్టే ప్రాజెక్టుల ఎన్‌హెచ్‌లు ఇవే**


జాతీయ రహదారి -167, 167ఎన్‌లో భాగంగా జడ్చర్ల నుంచి కోదాడ వరకు నాలుగు వరుసల రహదారిగా నిర్మాణం, అలాగే మహబూబ్‌నగర్ బైపాస్ రహదారికి ఏర్పాటు. ఎన్‌హెచ్-63లో భాగంగా నిజామాబాద్-జగ్‌దల్‌పూర్ సెక్షన్‌లో రహదారి పనులతో పాటు అలానే బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారు, బోధన్-నిజామాబాద్ సెక్షన్ పరిధిలో రోడ్డు విస్తరణ, వంతెనల ఏర్పాటుఎన్‌హెచ్-765డీలో భాగంగా హైదరాబాద్ ఓఆర్‌ఆర్-మెదక్ సెక్షన్ మధ్య నాలుగు వరుసల రహదారి, మెదక్ బైపాస్ నిర్మాణంఎన్‌హెచ్-30లో భాగంగా రుద్రంపుర్-భద్రాచలం సెక్షన్ మధ్య నాలుగు వరుసల రహదారితో పాటు కొత్తగూడెం, పాల్వంచపై బైపాస్ రోడ్డు నిర్మాణం.జాతీయ రహదారి -365, 365బీ, 365బీబీలో భాగంగా నకిరేకల్-తానంచర్ల సెక్షన్ పరిధిలో రహదారి ఏర్పాటు, బ్రిడ్జి నిర్మాణం పనులు. సూర్యాపేట-జనగామ సెక్షన్ మధ్య నాలుగు వరుసల రహదారి ఏర్పాటు, ఖమ్మం నుంచి సత్తుపల్లి మధ్య హైవే నిర్మాణం
ఎన్‌హెచ్-61లో భాగంగా కల్యాణ్-నిర్మల్ సెక్షన్‌లో నాలుగు లైన్ల రహదారి ఏర్పాటుఎన్‌హెచ్-563లో భాగంగా ఖమ్మం నుంచి వరంగల్ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం
జాతీయ రహదారి-163లో భాగంగా మన్నెగూడ-రావులపల్లి సెక్షన్ మధ్య నాలుగు లైన్ల రహదారి పనులు, హైదరాబాద్ నుంచి భూపాలపట్నం మధ్య పలు చోట్ల రహదారులు, వంతెనల ఏర్పాటుఎన్‌హెచ్-353సీలో భాగంగా భూపాలపల్లి , పరకాల బైపాస్ రహదారుల నిర్మాణం ఏర్పాటుహైవేపై ఏ సమస్య వచ్చినా? ఇకపై : హైవేపై ప్రయాణించే సమయంలో వాహనంలో ఏమైనా సమస్యలు ఎదురైతే ఏం చేయాలో అర్థం కాదు. ఆ సమయంలో ఎవరికి ఫోన్ చేయాలో తెలియదు. ఆ సమయంలో 1033 టోల్? ఫ్రీ నంబరుకు ఫోన్? చేస్తే వెంబటే మీకు పరిష్కారం లభిస్తుంది. రోడ్డు ప్రమాదం జరిగినా, ఆకస్మాత్తుగా హైవేపై వాహనం నిలిచిపోయినా, వాహనంలో ఇంధనం అయిపోయినా, టైరు పంక్చర్? అయినా, వెంటనే టోల్? ఫ్రీ నంబరుకు ఫోన్? చేసి సమాచారం ఇవ్వాలి. రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే ఘటనా స్థలికి అంబులెన్సు పంపించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలిస్తారు. బాధితులను మెరుగైన చికిత్స అందించేలా చూస్తారు. ప్రమాదం జరిగిన తర్వాత రోడ్డుపై అడ్డంగా వాహనం నిలిచిపోతే క్రేన్? సాయంతో పక్కకి తొలగిస్తారు.

---

## చట్టవిరుద్ధ యాప్‌లకు ప్రమోషన్ ఎందుకు

**విజయ్ దేవరకొండపై ఈడీ ప్రశ్నల వర్ష**

**టి మీడియా, ఆగస్టు 6,హైదరాబాద్:** బెట్టింగ్ యాప్స్ ప్రచారం కేసులో ఈడీ విచారణకు టాలీవుడ్ యువ నటుడు విజయ్ దేవరకొండ బు ం ద, ఎా ం ం హాజరయ్యారు. ఈ కేసులో విజయ్



దేవరకొండను ఈడీ అధికారులు పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండను మనీ లాండరింగ్ కోణాల్లోనూ ఈడీ అధికారులు విచారణ చేస్తున్నట్లు సమాచారం. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న నగదు, కమీషన్‌లపై ఆరా తీస్తున్నారు ఈడీ అధికారులు. చట్టవిరుద్ధమైన యాప్‌లకు ప్రమోషన్ ఎందుకు చేయాల్సి వచ్చింది..? అనే కోణంలోనూ విచారణ చేస్తున్నారు. ఈ మేరకు విజయ్ స్టేట్‌మెంట్‌ను ఈడీ అధికారులు రికార్డ్ చేస్తున్నారు.మరోవైపు మంచు లక్ష్మీప్రసన్నను ఆగస్టు 13వ తేదీన విచారణకు రావాలని ఈడీ అధికారులు నోటీసులు పంపించారు. ఇప్పటికే ఈ కేసులో నటుడు ప్రకాష్‌రాజ్‌ను ఈడీ విచారించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మళ్లీ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయనని తెలిపారు ప్రకాష్‌రాజ్. అలాగే టాలీవుడ్ నటుడు దగ్గుబాటి రానాకు కూడా ఆగస్టు 11న విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు ఈడీ అధికారులు.

**కింగ్‌డమ్ చిత్రంపై ఆందోళన..**

**ఇదిలా ఉండగా..** విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రంపై తమిళనాడులో నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. శ్రీలంక తమిళుల మనోభావాలను కించపరిచారంటూ తమిళ జాతీయవాద సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ మూవీ ప్రదర్శించవద్దంటూ ఆందోళనకు దిగాయి. ఈ చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్దకు చేరుకొని ఆందోళనకు దిగాయి.

---

## కమర్షియల్ సరోగసీకి కేరాఫ్‌గా హైదరాబాద్

- ఐవీఎఫ్ సెంటర్ల పేరిట అనుమతులు
- అక్రమంగా సరోగసీ చేస్తున్న ఆసుపత్రులు


**టి మీడియా, ఆగస్టు 6, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో సంచలనం రేపిన సృష్టి ఐవీఎఫ్ సెంటర్? కేసులో రోజుకో విషయం వెలుగులోకి వస్తుంది. అసలు నిషేధం ఉన్న కమర్షియల్? సరోగసీని ఎలా అమలు చేశారు. ఇంకా రాష్ట్రంలో ఇలాంటి కేంద్రాలు ఎన్ని ఉన్నాయన్నదానిపై వైద్య ఆరోగ్యశాఖ దృష్టి సారించింది. ఇలాంటి కేంద్రాల గుట్టురట్టు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిరి జిల్లాల పరిధిలో క్షేత్రస్థాయి తనిఖీలు చేసేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు.

**ఐవీఫ్?కు అనుమతులు పొంది**

కొందరు ఐవీఎఫ్, ఐయూఐ కార్యకలాపాలకు అనుమతులు పొంది, అక్రమంగా కమర్షియల్ సరోగసీ చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఏజెంట్ల ద్వారా మహిళలను తీసుకొచ్చి వారిని అడ్డుపెట్టుకుని ఈ తంతు నడిపిస్తున్నారు. హైదరాబాద్?లో అక్రమంగా సరోగసీ నిర్వహిస్తున్న కేంద్రాలు ఎన్ని ఉన్నాయి?. ఎన్ని అక్రమంగా సరోగసీ చేశారు?. వాటి వెనుక ఎవరున్నారనే కోణంలో అధికారులు దృష్టి సారించి వారం రోజులుగా ఆరా తీస్తున్నారు. కమర్షియల్ అవసరాల కోసం పట్టే సరోగసీని కేంద్రం గతంలో నిషేధించింది. కొన్ని కఠిన నిబంధనలతో మాత్రమే ప్రస్తుతం ఈ పద్ధతిని వాడుకునే వీలుంది.

మరి సరోగసీ అంటే ..?

సరోగసీ అంటే అద్దె గర్భం. పిల్లలు లేని దంపతులకు ఇది ఒక వరం. దీన్ని అడ్డుగా పెట్టుకొని కొన్ని ఫెర్టిలిటీ సెంటర్లు, ఆసుపత్రులు వ్యాపారం చేస్తూ నిబంధనలను తుంగలో



తొక్కుతున్నాయిపిల్లలు లేని దంపతుల నుంచి రూ.30 లక్షలపైనే వసూలు చేస్తున్నారు. అద్దె గర్భం ఇచ్చిన వారికి అరకొర డబ్బులు అప్పగిస్తున్నారు. అందులోనూ దళారులు సగం తినేస్తున్నారు.నిబంధనల ప్రకారం అద్దె గర్భం ద్వారా సంతానం కావాలి అనుకున్న వారిరి పెళ్లై అయిదేళ్లు పూర్తి కావాలి. భార్య వయసు 25 నుంచి 50 ఏళ్లు మించకూడదు. భర్త వయసు 26 నుంచి 55ఏళ్లలోపు ఉండాలి. అయితే వీరిక పిల్లలు ఉండకూడదు.జంటలో ఎవరికైనా ఇన్‌ఫెర్టిలిటీ ఉందని జిల్లా మెడికల్ బోర్డు ద్వారా సర్టిఫికెట్ ఉండాలి. సరోగసీ ద్వారా జన్మించిన బిడ్డ సంరక్షణ హక్కుల కోసం మెజిస్ట్రేట్ నుంచి ఉత్తర్వులు పొందాలి. అద్దె తల్లికి డెలివరీ తర్వాత 16 నెలలపాటు బీమా సదుపాయం కల్పించాలి.సరోగసీ కోసం అద్దె గర్భం ధరించే మహిళకు పెళ్లై ఉండాలి. ఆమె సొంతంగా గతంలో ఒక బిడ్డకు జన్మనివ్వాలి. సదరు మహిళ తన జీవిత కాలంలో ఒక్కసారి మాత్రమే అద్దె గర్భం మోసేందుకు అనుమతి. అద్దె గర్భం కోరుకునే దంపతులకు దగ్గర బంధువై ఉండాలి. కాగా ఆమె వయసు 25 నుంచి 35 ఏళ్లుండాలి. వాణిజ్య కోణంలో అనుమతించరు.పిల్లలు పుట్టేవారికి సహకరిస్తూ : అయితే చాలా వరకు ఫెర్టిలిటీ సెంటర్లు ఈ నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయి. గర్భం దాల్చేందుకు ఇష్టం లేని వారికి సహకరిస్తున్నాయి. దీంతో పిల్లలను పొందేందుకు డబ్బులు వెదజల్లుతున్నారు. వారిచ్చే కాసుల కోసం ఆసుపత్రులు అడ్డదారుల్లో వెళ్తున్నాయి. పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని వారిని మోసగిస్తున్నాయి.

---

## డీకే శివకుమార్‌తో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి భేటీ..



**టి మీడియా, ఆగస్టు 6,హైదరాబాద్ :** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హోటల్లో.. ఇరువురు భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి, డీకే శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.అయితే తాజాగా రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని తెలిపారు. కాంగ్రెస్‌లో తనని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని కుండబద్దలు కొట్టారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగానికైనా రెడీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే గత కొన్నిరోజులుగా.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్, రాజగోపాల్ రెడ్డిల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే రేపు డీకే శివకుమార్, సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు సమాచారం.

## రాఖీల తయారీకి
# కేర్ ఆఫ్ పెద్దపల్లి





- విదేశాలకు సరాఫరా
- మూడు వేల మంది మహిళలకు ఉపాధి

**టి మీడియా, ఆగస్టు 6, పెద్దపల్లిబ్యూరో:** తోబుట్టువుల బంధానికి ప్రతీక రాఖీ. శ్రావణ పౌర్ణమి రోజున అక్క చెల్లెళ్ళతో రంగు రంగుల రాఖీలు కట్టించుకుని అన్నలూ తమ్ముళ్లూ మురిసిపోతారు. ఆ రోజున ధరించే రాఖీ లు పెద్దపల్లి జిల్లా కేంద్రం లో తయారవుతందని అతి తక్కువ మందికి మాత్రమే తెలుసు.దక్షిణాదిలో ఏకైక రాఖీ తయారీ కేంద్రం ఇదే. సుమారు ముప్పయి వేల రకాల రాఖీలు తయారవుతున్నాయి. రూపాయి మొదలు అయిదు వందల వరకూ ధర పలుకుతున్నాయి. ధర తక్కువ, వైవిధ్యం ఎక్కువ.. ఇక్కడి రాఖీల ప్రత్యేకత. ప్రస్తుతం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్.. మార్గాల్లో వ్యాపారం జరుగుతుంది. ఆగస్టు 9న శ్రావణ పౌర్ణమి (రాఖీ పండగ) సందర్భంగా పెద్దపల్లిలో రాఖీలకు గిరాకీ పెరిగింది. అందుకు తగినట్లు సిద్ధం చేస్తున్నారు.దక్షిణాదిలో ఏకైక రాఖీ తయారీ కేంద్రం ఇదే. సుమారు ముప్పయి వేల రకాల రాఖీలు తయారవుతున్నాయి. రూపాయి మొదలు అయిదు వందల వరకూ ధర పలుకుతున్నాయి. ధర తక్కువ, వైవిధ్యం ఎక్కువ.. ఇక్కడి రాఖీల ప్రత్యేకత. ప్రస్తుతం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్.. మార్గాల్లో వ్యాపారం జరుగుతుంది. ఆగస్టు 9న శ్రావణ పౌర్ణమి (రాఖీ పండగ) సందర్భంగా పెద్దపల్లిలో రాఖీలకు గిరాకీ పెరిగింది. అందుకు తగినట్లు సిద్ధం చేస్తున్నారురక్షాబంధన్ వచ్చిందంటే రాఖీలకు గిరాకీ పెరుగుతుంది. పదకొండెళ్ల క్రితం వరకు కలకత్తా, రాజస్థాన్ నుంచి వచ్చే రాఖీలపై ఆధారపడేవారు. వారు చెప్పిన ధరలకు కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. అతి తక్కువ ధరకే పెద్దపల్లిలోని తయారవుతున్న అనేక రకాల రాఖీలు అందుబాటులోకి వచ్చాయి.రక్షాబంధన్ వచ్చిందంటే రాఖీలకు గిరాకీ పెరుగుతుంది. పదకొండెళ్ల క్రితం వరకు కలకత్తా, రాజస్థాన్ నుంచి వచ్చే రాఖీలపై ఆధారపడేవారు. వారు చెప్పిన ధరలకు కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. అతి తక్కువ ధరకే పెద్దపల్లిలోని తయారవుతున్న అనేక రకాల రాఖీలు అందుబాటులోకి వచ్చాయి.తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో రాఖీలు తయారు చేసే ఏకైక కేంద్రం పెద్దపల్లి. 2014 లో పెద్దపల్లిలో ఎస్ఆర్ఆర్ రాఖీ తయారీ కేంద్రాన్ని ఇల్లందుల కృష్ణమూర్తి ఏర్పాటు చేశారు. అనేక డిజైన్లలో తయారీ చేసి విక్రయిస్తున్నారు. ఇక్కడ నుంచి 25 రాష్ట్రాలకు రాఖీలు సరఫరా చేస్తున్నారు. అలాగే చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఒడిశా, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలతోపాటు అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలతో పాటు ఎనిమిది దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. లండన్‌లోని ఎస్.మార్ట్‌లో ఎస్ఆర్ఆర్ రాఖీలను విక్రయిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ నుంచి పెద్దపల్లికి రాఖీల కోసం వ్యాపారులు వస్తున్నారంటేనే ఇక్కడ రాఖీలు ఎంత ప్రసిద్ధో ఊహించుకోవచ్చు.తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో రాఖీలు తయారు చేసే ఏకైక కేంద్రం పెద్దపల్లి. 2014 లో పెద్దపల్లిలో ఎస్ఆర్ఆర్ రాఖీ తయారీ కేంద్రాన్ని ఇల్లందుల కృష్ణమూర్తి ఏర్పాటు చేశారు. అనేక డిజైన్లలో తయారీ చేసి విక్రయిస్తున్నారు. ఇక్కడ నుంచి 25 రాష్ట్రాలకు రాఖీలు సరఫరా చేస్తున్నారు. అలాగే చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఒడిశా, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలతోపాటు అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలతో పాటు ఎనిమిది దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. లండన్‌లోని ఎస్.మార్ట్‌లో ఎస్ఆర్ఆర్ రాఖీలను విక్రయిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ నుంచి పెద్దపల్లికి రాఖీల కోసం వ్యాపారులు వస్తున్నారంటేనే ఇక్కడ రాఖీలు ఎంత ప్రసిద్ధో ఊహించుకోవచ్చు.ఎస్ఆర్ఆర్ రాఖీ సెంటర్ లో రాఖీలు పది పైసల నుంచి రూ. 500 ధరకు లభిస్తున్నాయి. సుమారు 50 వేల రకాల రాఖీలను తయారు చేసి విక్రయిస్తున్నారు. బార్ కోడింగ్ పద్ధతిలో బిల్లింగ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లోని దుకాణాలలో విక్రయించేందుకు ఈ ఏడాది పెద్ద ఎత్తున అక్కడి వ్యాపారులు పెద్దపల్లి రాఖీలను కొనుగోలు చేశారు. గతంలో రూ.10కి దొరికే రాఖీలు ప్రస్తుతం రూ.2కే దొరుకుతున్నాయి.ఎస్ఆర్ఆర్ రాఖీ సెంటర్ లో రాఖీలు పది పైసల నుంచి రూ. 500 ధరకు లభిస్తున్నాయి. సుమారు 50 వేల రకాల రాఖీలను తయారు చేసి విక్రయిస్తున్నారు. బార్ కోడింగ్ పద్ధతిలో బిల్లింగ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లోని దుకాణాలలో విక్రయించేందుకు ఈ ఏడాది పెద్ద ఎత్తున అక్కడి వ్యాపారులు పెద్దపల్లి రాఖీలను కొనుగోలు చేశారు. గతంలో రూ.10కి దొరికే రాఖీలు ప్రస్తుతం రూ.2కే దొరుకుతున్నాయి.పెద్దపల్లి కేంద్రంగా తయారవుతున్న రాఖీల వల్ల సుమారు మూడు వేల మంది మహిళలకు ఉపాధి కలుగుతుంది. ఒక్కో మహిళ రోజుకు రూ. 300 నుండి రూ. 800 వరకు సంపాదిస్తున్నారు. ఒక చిన్న పరిశ్రమలా రాఖీలను ఉత్పత్తి చేస్తున్నారు.పెద్దపల్లి కేంద్రంగా తయారవుతున్న రాఖీల వల్ల సుమారు మూడు వేల మంది మహిళలకు ఉపాధి కలుగుతుంది. ఒక్కో మహిళ రోజుకు రూ. 300 నుండి రూ. 800 వరకు సంపాదిస్తున్నారు. ఒక చిన్న పరిశ్రమలా రాఖీలను ఉత్పత్తి చేస్తున్నారు.పెద్దపల్లిలో రాఖీ తయారీ కేంద్రం నెలకొల్పడంతో గతంలో కంటే 70 శాతం ధరలు తగ్గాయి. ఎస్ఆర్ఆర్ సీజన్ సెంటర్‌లో హోల్‌సెల్, రిటైల్‌లో రాఖీలు విక్రయిస్తున్నాం. ఇతర రాష్ట్రాల నుండి ముడి సరుకులు తీసుకువచ్చి రాఖీలు తయారు చేయడం వల్ల ఈ ప్రాంతంలోని మూడు వేల మందికిపైగా మహిళలకు గత కొన్నేళ్లుగా ఉపాధి కల్పిస్తున్నాం. జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలలపాటు మహిళలకు ఉపాధి అవకాశాలు ఉంటాయిపెద్దపల్లిలో రాఖీ తయారీ కేంద్రం నెలకొల్పడంతో గతంలో కంటే 70 శాతం ధరలు తగ్గాయి. ఎస్ఆర్ఆర్ సీజన్ సెంటర్‌లో హోల్‌సెల్, రిటైల్‌లో రాఖీలు విక్రయిస్తున్నాం. ఇతర రాష్ట్రాల నుండి ముడి సరుకులు తీసుకువచ్చి రాఖీలు తయారు చేయడం వల్ల ఈ ప్రాంతంలోని మూడు వేల మందికిపైగా మహిళలకు గత కొన్నేళ్లుగా ఉపాధి కల్పిస్తున్నాం. జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలలపాటు మహిళలకు ఉపాధి అవకాశాలు ఉంటాయి.వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలలో మహిళలకు రాఖీల తయారీపై ఉచిత శిక్షణ ఇప్పిస్తాం. గతంలో కలకత్తా నుంచి తెచ్చి రాఖీలను విక్రయించే వాళ్లం. ఇప్పుడు 25 రాష్ట్రాలకు సరఫరా చేస్తుండడం సంతోషాన్నిస్తోంది. రాబోయే ఏడాది దేశంలోని 29 రాష్ట్రాలకు రాఖీలను సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం.వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలలో మహిళలకు రాఖీల తయారీపై ఉచిత శిక్షణ ఇప్పిస్తాం. గతంలో కలకత్తా నుంచి తెచ్చి రాఖీలను విక్రయించే వాళ్లం. ఇప్పుడు 25 రాష్ట్రాలకు సరఫరా చేస్తుండడం సంతోషాన్నిస్తోంది. రాబోయే ఏడాది దేశంలోని 29 రాష్ట్రాలకు రాఖీలను సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం.

## మినుములు రైతులకు ఉచితంగా పంపిణీ



**టీ మీడియా, ఆగస్టు6, పెబ్బేరు:**గుమ్మడం గ్రామం లో మండల వ్యవసాయ అధికారులు ఎన్ ఎఫ్ ఎస్ ఎం వి బి ఎన్ పథకము కింద.8.pr.00277. మినుములను పంపిణి చేశారు ఒక్కొక్క రైతుకు 4 కేజీల ప్యాకెట్ లెక్కల 350 ప్యాకెట్స్ ను 350 మందికి పంచారు రైతులు ఎంతో ఆనందంతో హర్షం వ్యక్తం చేశారుకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ యుగేందర్ రెడ్డి సత్యనారాయణ జిల్లెల్ల రామ్ రెడ్డి యూత్ అధ్యక్షుడు రాజేష్ వడ్డె అంజి దయాకర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి హరి రెడ్డి. నిరంజన్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ కురుమన్న తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలవ్యవసాయ అధికారి ఏపీవోలు గ్రామ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు




**టీ మీడియా ,ఆగస్టు 6, ఆత్మకూరు:**ఆత్మకూరు మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు కార్యాలయం నందు నూతన చైర్మన్ ఎండి. రహమతుల్లా అధ్యక్షతన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేయడం జరిగిందని. తెలంగాణ ఉద్యమం కోసం ఎంతోమందికి తన జీవితం ప్రేరణగా నిలిచింది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ పాద్, తహసిల్దార్ చాంద్ బాషా, మార్కెట్ యార్డ్ కార్యదర్శి శ్రీను , ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో హైమాక్స్ లైట్లు



**టీ మీడియా, ఆగస్టు 6, అమరచింత :**అమరచింత మండల కేంద్రంలో హిందూ స్మశానవాటికలో అమరచింత బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి సొంత నిధులతో హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షురాలు శ్రీమతి మంగ లావణ్య అంజన్, మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ ఏడో వాడు ఎక్స్ కౌన్సిలర్ సభ్యులు ఉషారాణి సురేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్ తెలిపారు. రాత్రి వేళలో స్మశాన వాటికలో అంతిమయాత్ర కార్యక్రమం, దహన సంస్కారాలు నిర్వహించేటప్పుడు గతంలో లైట్లు లేక హిందువులు చాలామంది ఇబ్బంది పడ్డారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు పార్టీ శ్రేణులు తెలుపగానే అమరచింత పట్టణ హిందూ బంధువులకు ఇబ్బంది కలగవద్దని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం పట్ల పార్టీ శ్రేణులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అందులో భాగంగా గురువారం రోజు అమరచింత పట్టణ పర్యటనలో భాగంగా స్మశాన వాటికలో ఉన్నటువంటి హై మాక్స్ లైట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి హైమాక్స్లైట్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు మరాఠీ అశోక్ ,క్యామ భాస్కర్ ,ముష్టి విజయ్ ,వేద విష్ణు ,క్యామ భరత్ ,నామాల నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఏఈ,



**టీ మీడియా, ఆగస్టు 6, పెబ్బేరు:** పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదరులను కలిసి ఇంటింటి పరిశీలించి ఇండ్ల కొలతల గురించి వాటిని త్వరగా బేస్మెంట్ లెవెల్ త్వరగా పూర్తిచేసుకొని తెలంగాణ ప్రభుత్వం కింద వచ్చే మెదటి విడత పైసలను జమ చేసుకొని ఇంటిని త్వరగా పూర్తిచేసుకొవాలని ఏఈ శ్రీనివాస్ , సురేందర్ గౌడ్ మాజీ సర్పంచ్ గారు లబ్దిదారులకు తెలపడం జరిగింది.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**టీ మీడియా, ఆగస్టు 6, మేడ్చల్:**బుధవారం రోజు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా, దుండిగల్ మున్సిపల్ ఆఫీస్ నందు ఆయన పటానికి పూలమాలలు వేసి తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన సేవలను కొనియాడినారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మేనేజర్ బి లక్ష్మయ్య, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్ , మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యను పరిష్కరించాలి



**టీ మీడియా ,ఆగస్టు 6 ,వనపర్తి ప్రతినిధి :**వనపర్తి పట్టణంలో ఆరోవార్డు ఫరీద్ రైస్ మిల్ దగ్గర గల చౌరస్తాలో వర్షపు నీటికి,సి సి రోడ్డు మొదలు అగు దగ్గర మట్టి రోడ్డు గుంతలు పడి ప్రజలు, వాహనదారులు వెళ్లడానికి ఇబ్బంది అవుతుందని బుధవారం ఆరో వార్డు నాయకుడు గౌనికాడి యాదయ్య తాత్కాలిక పరిష్కారంగా ఒక ట్రిప్పు ఎర్రమన్ను తెప్పించి తన మిత్ర బృందం సహాయంతో చదును చేసి ఇట్టి సమస్యను పరిష్కరించారు. గౌని కాడి యాదయ్య మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు ఇట్టి సమస్యకు శాశ్వత పరిష్కారంగా సీసీ రోడ్డుని పానగల్ రోడ్డుకు కలిపి పరిష్కరించాలని కోరడం జరిగింది.

## సెప్టెంబరు 1 నుంచి
# రిజిస్టర్డ్ పోస్ట్‌కు గుడ్‌బై

### 50 ఏళ్లకుపైగా అనుబంధంచరిత్ర పుటల్లోకి

**టి మీడియా, ఆగస్టు 6, ఢిల్లీ బ్యూరో:** భారత తపాలా శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. టీచర్లు, లాయర్లు, ఉద్యోగులు, ఉద్యోగార్థులు, విద్యార్థులు, గ్రామీణ ప్రజలతో 50 ఏళ్లకుపైగా అనుబంధం కలిగిన రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసులపై కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది సెప్టెంబరు 1 నుంచి ఆ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును ఇకపై స్పీడ్ పోస్టులో విలీనం చేస్తున్నట్లు పేర్కొంది. దీంతో అత్యంత చౌకగా, విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన ఈ సర్వీసులు మనకు గుడ్?బై చెప్పబోతున్నాయి. ఇకపై రిజిస్టర్డ్ పోస్ట్ తరహా ఫీచర్లు కలిగిన సర్వీసును ఇంకో పేరుతో స్పీడ్ పోస్టు అందించనుంది. అయితే, ఈ మార్పుతో ఎవరిపై ఎక్కువ ప్రభావం పడుతుంది? ఎవరికి ప్రయోజనకరంగా ఉంటుంది? అనేది తెలుసుకుందాం.

**ఆ సర్వీసులకు డిమాండ్ ఎందుకు తగ్గింది?**

వాస్తవానికి గత కొన్నేళ్లలో రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసుల వినియోగం బాగా తగ్గిపోయింది. చాలా తక్కువ మందే దాన్ని వినియోగిస్తున్నారు. చివరకు ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఇప్పుడు డిజిటల్ మాధ్యమాల ద్వారానే సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి. వీటివల్ల కార్యాలయాల మధ్య అత్యంత వేగంగా సమాచార బదిలీ జరుగుతోంది. పైగా ఖర్చు కూడా చాలా తక్కువ. దీంతో వాటికి రిజిస్టర్డ్ పోస్టుల అవసరం లేకుండాపోయింది. ప్రజలు సైతం వాట్సాప్, జీమెయిల్‌ల ద్వారా పరస్పరం కమ్యూనికేట్ చేసుకుంటున్నారు. అత్యవసరమైనప్పుడు ఆన్‌లైన్ కొరియర్ సర్వీసులను కొందరు వినియోగిస్తున్నారు. ఈ కారణాలతో రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసుకు డిమాండ్ తగ్గిపోయింది. 2011- 2012 ఆర్థిక సంవత్సరంలో భారత తపాలా శాఖ అత్యధికంగా 24.4 కోట్ల రిజిస్టర్డ్ పోస్టులను పంపిణీ చేసింది. 2019-2020 నాటికి ఈ లెక్క ఏకంగా 25 శాతం మేర తగ్గిపోయి, 18.4 కోట్ల రిజిస్టర్డ్ పోస్టులకు చేరింది.

**'రిజిస్టర్డ్ పోస్ట్' సర్వీసును ఎందుకు ఆపేస్తున్నారు?**

వేగవంతమైన తపాలా సర్వీసుల కోసం స్పీడ్ పోస్ట్ పేరుతో ప్రత్యేక విభాగాన్ని భారత తపాలా శాఖ నిర్వహిస్తోంది. పోస్ట్‌ను డెలివరీ చేసినట్టుగా ధ్రువీకరణ, పోస్ట్ ట్రాకింగ్, అడ్రస్ ప్రకారం కచ్చితత్వంతో పోస్ట్ డెలివరీ అనేవి రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసులోని ప్రధాన ఫీచర్లు. వీటిని కలిగిన తపాలా సర్వీసును ప్రస్తుతం స్పీడ్ పోస్ట్ కూడా అందిస్తోంది. ఇలాంటప్పుడు రిజిస్టర్డ్ పోస్ట్‌ను ఇంకా కొనసాగించడం అనవసరం అని తపాలా శాఖ భావించింది. రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును స్పీడ్ పోస్ట్‌లో విలీనం చేసింది. అందుకే సెప్టెంబరు 1 నుంచి ఈ సేవను ఇండియా పోస్ట్ అందించలేదు.

**ఎవరిపై ప్రభావం పడుతుంది?**

రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసుతో పోలిస్తే, స్పీడ్ పోస్ట్ సర్వీసు రేట్లు కొంత ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల యూజర్లపై ఆర్థిక భారం పడుతుంది. రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసు ప్రారంభ ఛార్జీ రూ.25.96 నుంచి రూ.30. దాదాపు 20 గ్రాముల బరువుకు రూ.5 చొప్పున వసూలు చేసేవారు.స్పీడ్ పోస్ట్ సర్వీసు ప్రారంభ ఛార్జీ రూ.41. దాదాపు 50 గ్రాముల బరువుకు ఈ ఛార్జీని వసూలు చేస్తారు. రిజిస్టర్డ్ పోస్ట్‌తో పోలిస్తే ఇది 20 నుంచి 25 శాతం ఖరీదైంది. కోర్టులు, లాయర్లు రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును ఎక్కువగా వినియోగించేవారు. దీన్ని లీగల్ ప్రూఫ్ ఆఫ్ కమ్యూనికేషన్‌గా పరిగణించేవారు.యూనివర్సిటీలు, ఎగ్జామ్ బోర్డులు రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును వినియోగించేవి. అడ్మిట్ కార్డులు, సర్టిఫికెట్లు, హాల్




టికెట్లు, అధికారిక నోటీసులను ఈ సర్వీసు ద్వారా విద్యార్థులు, అభ్యర్థులకు పంపేవారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కువగా రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును వినియోగించేవి. చాలా తక్కువ రేటుకే జిల్లా కేంద్రాల్లోని ప్రధాన కార్యాలయాలకు ఎప్పటికప్పుడు నివేదికలను పంపేవి.సీనియర్ సిటిజెన్లు, గ్రామీణ ప్రజలు కూడా రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును ఎక్కువగా వినియోగించే వారు. డిజిటల్ మాధ్యమాల కంటే ఇవే విశ్వసనీయమైనవని భావించేవారు.రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసు ఆగిపోతే పైన మనం చెప్పుకున్న కేటగిరీల వారే ఎక్కువగా ప్రభావితం అవుతారు. ఇకపై వారు ఎక్కువ ఛార్జీని చెల్లించి, స్పీడ్ పోస్ట్ ద్వారా ఆ తరహా సర్వీసును పొందాల్సి వస్తుంది.

**ఎవరికి ప్రయోజనకరం?**

రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీసును స్పీడ్ పోస్ట్‌తో విలీనం చేయడం వల్ల కస్టమర్లకు లాభమే ఉంటుందని ఇండియా పోస్ట్ వాదిస్తోంది.స్పీడ్ పోస్ట్ మరింత వేగవంతంగా పోస్ట్‌లను డెలివరీ చేస్తుందని తపాలాశాఖ చెబుతోంది.డిజిటల్ వేదికల ద్వారా స్పీడ్ పోస్ట్‌ను ట్రాక్ చేసుకునే ఫీచర్ అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. కస్టమర్ సౌకర్యానికి ప్రాధాన్యం లభిస్తుందని తపాలా శాఖ అంటోంది.తపాలా శాఖ సర్వీసుల అప్‌గ్రేడ్‌లో భాగంగానే ఈ మార్పులు చేస్తున్నట్లు వెల్లడించింది.

## సీసీ రోడ్డు, డ్రైనేజీ శంకుస్థాపన

**-పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి**



**టీ మీడియా, ఆగస్టు6,మేడ్చల్:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రోడ్డు నం.16 వ వార్డు రాజీవ్ గాంధీ నగర్ లో సీసీ రోడ్డు డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ ఎమ్ సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధినిరుపేదల పాలిటి పెన్నిధి

**-ఎమ్మెల్యే కెపి వివేకానంద**




**టీ మీడియా, ఆగస్టు 6,మేడ్చల్:**చింతల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ మరియు కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన దాదాపు 94 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు 33 లక్షల 59 వేల రూపాయల విలువగల చెక్కులను కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకుల ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీద రఫీ, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయప్రసాద్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, కొంపల్లి మున్సిపాలిటీ మహిళ అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## టీ మీడియా కథనానికిస్పందన




టి-మీడియా

ప్రమాదాలు జరిగిన పట్టించుకోనిఅధికారులు

Tmedia epaper Main aug4-2025

**టీ మీడియా ,ఆగస్టు 6,ఎండపల్లి:**మండలం లోని చర్లపల్లి గ్రామ శివారు చెందోలి రైతు వేదిక వద్ద ప్రమాదకరం గా మారిన రహదారి రోడ్డు శీర్షికకు. స్పందించిన రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ అధికారులు బుధవారం రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. టీ మీడియా పత్రికకు వాహనాదారులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఇమ్రాన్ ప్రతాప్‌గార్హి జన్మదిన వేడుకలు



**టీ మీడియా, ఆగస్టు 6,మేడ్చల్:**రాజ్యసభ పార్లమెంటు సభ్యుడు, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేసారు .ఈ కార్యక్రమాంలో రాష్ట్ర జాయింట్ కన్వీనర్ టిపిసిసి మైనారిటీ విభాగం సమీర్ ఖాన్, కుత్బుల్లాపూర్ మైనారిటీ కన్వినర్ కయ్యూమ్, చైర్మన్ జలీల్ ఖాన్, వర్కింగ్ చైర్మన్ విభాగం అమీర్ అలీ, ఎన్ఎంసి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు అంజాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, ప్రవీణ్, మల్లికార్జున్, ఫరీన్ ఖాన్, అఫ్సర్, రాధా, తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**టీ మీడియా, ఆగస్టు 6, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఆర్కేపీలోని జయశంకర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం చెన్నూరు ఇన్చార్జి డాక్టర్ రాజారమేష్మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ ఉద్యమంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలగురించిపోరాటంచేసినీళ్ళు,నిధులు, నియామకాలు అనే నినాదాన్ని తీసుకువచ్చి, ప్రజలలో చైతన్యం తీసుకురావాలని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలని, అనుక్షణం పరితపించినటువంటి వ్యక్తి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి మన ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,రామిడి కుమార్, పోగుల మల్లయ్య,రేవెల్లి ఓదెలు, జిలకర మహేష్,బిఆర్ఎస్ పార్టీ మహిళలు,కార్యకర్తలు,నాయకులు అందరూ పాల్గొన్నారు.

## పట్టుబడిన ఆర్ టి ఏ అధికారి



**టీ మీడియా,ఆగస్టు 6: జగిత్యాల,**జిల్లా తాటిపల్లి మండలం కేంద్రం:లంచం తీసుకుంటూ పట్టు బడ్డ అధికారి,ఇ నెల 31వ తేదీన పదవి విరమణ కాబోతున్న ఆర్ టి ఏ అధికారి బద్రు నాయక్. వివరాల్లోకి వెళితే జేసిబి వాహనాన్ని పట్టుకున్న ఆర్ టీ ఏ అధికారి దాన్ని విడిపించుకోవడానికి జె సి బి యజమాని శశిధర్ దగ్గర లంచం ఇస్తేనే వాహనం విడిచి పెడతానని డిమాండు చేయగాజెసిబి యజమాని అవనీతి అధికారులను ఆశ్రయించగా బుధవారం ఆర్ టీ ఎ అధికారి డ్రైవర్ 22,వేల రూపాయలు లంచంతీసుకుంటుండగా అవనీతి అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు.కాగా ఆర్ టీ ఎ అధికారి డి టీ ఒ బద్రునాయక్ ఇ నెల31వ తేదీ పదవి విరమణ పొందుతున్నాడు.